పచ్చి అబద్ధాల బీజేపీ

సిద్దిపేట రైల్వే లైన్ తామే సాధించామనడం సిగ్గుచేటు.. బీజేపోళ్లు ఏనాడైనా రైల్వేలైన్ పనులను పరిశీలించారా?

తెలంగాణ ప్రభుత్వం రూ.640 కోట్లు భరిస్తే.. ప్రారంభోత్సవంలో కనీసం సీఎం ఫొటో పెట్టరా?

కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే సాధ్యమైన రైల్వేలైన్.. పీసీసీ అంటే పేమెంట్ కలెక్షన్ సెంటర్: మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/గజ్వేల్: సొమ్ము ఒకరిది.. సోకొకరిది అన్నట్టుగా బీజేపీ నాయకులు వ్యవహరిస్తున్నారని, రైల్వే లైన్‌ను తామే సాధించామని గొప్పలు చెప్పుకోవడం దుర్మార్గమైన చర్య అని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. మంగళవారం సిద్దిపేట రైల్వేస్టేషన్‌లో రైలును ప్రారంభించిన హరీశ్‌రావు.. దుద్దెడ వరకు ప్రయాణించారు. అనంతరం కొండపాకలో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఆ తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో రూ.530 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సమైక్య పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం మనోహరాబాద్– కొత్తపల్లి రైల్వేలైన్‌ను అటకెక్కించిందని మండిపడ్డారు. ఇప్పుడు బీజేపీ పచ్చి అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదని ఆగ్రహించారు. రూ.640 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించి ఈ ప్రాజెక్టును సాధిస్తే, ఈరోజు రైలు ప్రారంభోత్సవంలో కనీసం సీఎం కేసీఆర్ ఫొటో పెట్టకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి సోమవారం రాత్రి కేవలం ఫోన్ చేసి కార్యక్రమానికి రావాల్సిందిగా చెప్పి అవమానించారని వెల్లడించారు. సిద్దిపేట జిల్లాకు

> రైల్వేలైన్ ఏర్పాటుకు అయ్యే మొత్తం బడ్జెట్లో 33 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, భూసేకరణ మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే చేసి ఇవ్వాలని, నష్టాల్లో 5 శాతం వాటాను భరించాలని కేంద్రం షరతులు విధించింది. వాటికి నాటి ముఖ్యమంత్రులు వైఎస్, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి ఒప్పుకోలేదు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సిద్దిపేటకు రైలు రావాలన్న కలను నిజం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ చెప్పిన షరతులు అన్నింటికీ అంగీకరించారు.
>
> - మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట జిల్లా కొండపాకలో మాట్లాడుతున్న ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

రైలు తీసుకొచ్చేందుకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని వివరించారు. తాను సైతం అనేక సార్లు రైలు పట్టాల వెంబడి నడుచుకుంటూ వెళ్లి స్వయంగా పనులను పరిశీలించానని, భూసేకరణ కోసం ఎదురైన ఇబ్బందులను తానే స్వయంగా ముందుండి పరిష్కరించానని గుర్తుచేశారు. రైల్వే లైన్ నిర్మాణానికి కావాల్సిన భూమి కోసం ఎంతోమంది రైతులను బతిమాలి ఒప్పించామని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఏనాడైనా రైల్వే లైన్ నిర్మాణ పనులను కనీసం పరిశీలించారా? అని ప్రశ్నించారు.

కేంద్ర మంత్రిగా రైల్వేలైన్ మంజూరు చేయించిన కేసీఆర్

2006లో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న కేసీఆర్ అప్పట్లోనే సిద్దిపేట రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మంజూరు చేయించారని మంత్రి హరీశ్‌రావు గుర్తుచేశారు. రైల్వేలైన్ ఏర్పాటుకు అయ్యే మొత్తం బడ్జెట్లో 33 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, భూసేకరణ మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే చేసి ఇవ్వాలని, నష్టాల్లో 5 శాతం వాటాను భరించాలని కేంద్రం షరతులు విధించిందని గుర్తుచేశారు. అప్పటి ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ షరతులకు ఒప్పుకోకపోవడంతో ఈ రైల్వే ప్రాజెక్టు మరుగున పడిందని తెలిపారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సిద్దిపేటకు రైలు రావాలన్న కలను నిజం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ చెప్పిన షరతులు అన్నింటికీ అంగీకరించారని గుర్తుచేశారు. సిద్దిపేట లైన్ తోపాటు అక్కన్నపేట– మెదక్ రైల్వేలైన్ సైతం సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషితోనే సాధించారని చెప్పారు. సిద్దిపేట రైల్వే లైన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 2,508 ఎకరాల భూమిని సేకరించిందని వెల్లడించారు. భూసేకరణ కోసం రూ.310 కోట్లను రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. విద్యుత్తు స్తంభాలు, మిషన్ భగీరథ పైపులు, ఇతర ఆస్తుల నష్టాన్ని సైతం లెక్కచేయకుండా అన్నీ రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని గుర్తుచేశారు. రైల్వే లైన్ నిర్మాణం కోసం రైల్వే శాఖకు రూ.330 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.640 కోట్లు ఖర్చు చేసి సిద్దిపేట రైల్వే లైన్‌ను సాధించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత చేస్తే బీజేపీ క్రెడిట్ పొందేందుకు ఇంత దుర్మార్గంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు.

ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

సంక్రాంతికి ముందు వచ్చే పండెం కోళ్లలాగా ఐదేండ్లకోసారి వచ్చే కాంగ్రెస్ నాయకులను నమ్మి

> నమైక్య పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం మనోహరాబాద్– కొత్తపల్లి రైల్వేలైన్‌ను అటకెక్కించింది. ఇప్పుడు బీజేపీ పచ్చి అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నది. రూ.640 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించి ఈ ప్రాజెక్టును సాధిస్తే, ఈరోజు రైలు ప్రారంభోత్సవంలో కనీసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఫొటో పెట్టకపోవడం దుర్మార్గం.
>
> - మంత్రి హరీశ్‌రావు

ఎవరూ మోసపోవద్దని, కాంగ్రెస్ హయాంలో రైతులు ఎన్నో కష్టాలు ఎదుర్కొని విసిగిపోయారని, తప్పిపోయి ఆ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు మళ్లీ కష్టాలు తప్పవని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తంచేశారు. పీసీసీ అంటే పేమెంట్ కలెక్షన్ సెంటర్ అని, దరఖాస్తు చేసుకోవాలన్నా, టికెట్లు కావాలన్నా డబ్బులు ఇవ్వాలని ఆ పార్టీ నాయకులే చెప్తున్నారని తెలిపారు. మోసం, కలెక్షన్‌తో కాంగ్రెస్ పెద్దలు బిజీబిజీగా ఉన్నారని దెప్పిపొడిచారు. కాంగ్రెస్ అనుకోకుండా వస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టించిన కొత్త భవనాలకు సున్నం, వేసిన రోడ్లకు డాంబర్ కూడా వేయలేని పరిస్థితిని చూస్తామని హెచ్చరించారు. మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలా? మూడు పంటలు పండించుకునేలా బ్రతుకులు మారుస్తున్న కేసీఆర్ కావాలా? ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ హయంలో రోజుకు నాలుగైదు రైతు ఆత్మహత్యలు జరిగేవని, కానీ కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన సంస్కరణలతో బతుకులు మారాయని గుర్తుచేశారు. ఇవాళ ప్రతి రైతూ కేసీఆర్ వైపే చూస్తూ.. నా ఓటు కేసీఆర్‌కే అంటున్నారని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు డాక్టర్ యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్, సిద్దిపేట జడ్పీ చైర్పర్సన్ రోజాశర్మ, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్కి రెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో రెండు టికెట్ల పంచాయితీ

- మైనంపల్లికి రెండు టికెట్ల హామీపై ఆగ్రహం
- తమకూ ఇవ్వాలని నేతల డిమాండ్
- నాలుగు కుటుంబాలకు ఇప్పటికే ఖరారు!

హైదరాబాద్, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ): ఒకే కుటుంబానికి రెండు టికెట్ల పంచాయితీ ఇప్పుడు కాంగ్రెస్‌లో అగ్గిరాజేస్తున్నది. మొన్నటి వరకు ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను సాకుగా చూపుతూ 'ఒకే కుటుంబం–ఒకే టికెట్' అంటూ సుద్దులు చెప్పిన అధిష్ఠానం ఇప్పుడు యూటర్న్ తీసుకున్నది. ఇప్పటికే పలువురు నేతల కుటుంబాలకు రెండేసి టికెట్లపై హామీ ఇచ్చినట్టు తెలిసింది. ఈ మొత్తం వ్యవహారానికి మైనంపల్లి హన్మంతరావు ఆజ్యం పోసినట్టు చెబుతున్నారు. ఆయనకు, కుమారుడు రోహిత్‌కు టికెట్లు ఇస్తామన్న హామీతోనే కాంగ్రెస్ ఆయనను పార్టీలో చేర్చుకున్నది. ఈ వ్యవహారం బయటకు రావడంతో ఇప్పటి వరకు సైలెంట్‌గా ఉన్న నేతలు ఇప్పుడు అధిష్ఠానంపై ఎదురుదాడి మొదలుపెట్టారు. కొత్తగా వచ్చిన వ్యక్తికే రెండేసి టికెట్లు ఇస్తే, పార్టీనే నమ్ముకుని ఎప్పటి నుంచో ఉన్న తమ సంగతేంటని ప్రశ్నిస్తున్నారు. తప్పక తలొగ్గిన కాంగ్రెస్ పెద్దలు మరికొందరు నేతలకు కూడా రెండు టికెట్లు ఆఫర్ చేసినట్టు తెలుస్తున్నది.

రెండేసి టికెట్లు వీరికే

ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఆయన భార్య పద్మావతికి హుజూర్‌నగర్, కోదాడ టికెట్లు, జానారెడ్డికి నాగార్జునసాగర్, ఆయన పెద్ద కుమారుడు రఘువీర్‌రెడ్డికి మిర్యాలగూడ, కొండా సురేఖకు వరంగల్ తూర్పు, ఆమె భర్త కొండా మురళికి పరకాల టికెట్లపై హామీ ఇచ్చినట్టు సమాచారం. మైనంపల్లితో కలుపుకొని మొత్తం నాలుగు కుటుంబాలకు రెండేసి టికెట్ల హామీ ఇచ్చినట్టు తెలియడంతో తమను కూడా ఆ జాబితాలో చేర్చాలని మరికొందరు నేతలు అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారు. వీరిలో మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే సీతక్క, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, దామోదర రాజనర్సింహ, కేంద్ర మాజీమంత్రి బలరాం నాయక్ ఉన్నట్టు తెలిసింది. రెండు టికెట్ల డిమాండ్‌తో కాంగ్రెస్‌లో మరోమారు వేడి రాజుకుంది.

గజ్వేల్ ముక్తకంఠం

మొదటిపేజీ తరువాయి...

నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతో దేశం చూపు గజ్వేల్‌పై పడిందని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్‌కు లక్షకు పైచిలుకు ఓట్లు వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. కామారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గాల్లో మెజార్టీల కన్నా ఒక్క ఓటైనా గజ్వేల్‌లో కేసీఆర్‌కు ఎక్కువ వచ్చేలా చూడాలని, అప్పుడు కామారెడ్డి నియోజకవర్గం వద్దు గజ్వేల్‌లోనే ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించే పూచీ తాను తీసుకుంటానని మంత్రి హరీశ్‌రావు స్పష్టంచేశారు. కేసీఆర్ ఎక్కడుంటే అక్కడే అనుకున్న దానికంటే ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. గజ్వేల్ పేరు చెబితేనే ఇతర ప్రాంతాల్లో గౌరవం పెంచే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక్కడ అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, జడ్పీ చైర్పర్సన్ రోజాశర్మ, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వెంటే నడుస్తాం.. ఊరూరా తీర్మానాలు

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు కొనసాగుతున్నాయి. సీఎం కే చంద్రశేఖర్‌రావు ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీనే మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. గ్రామాలవారీగా, కుల సంఘాలవారీగా మద్దతు తెలుపుతూ తీర్మానాలు చేస్తున్నారు. ఇతర పార్టీల వారు ఎవరూ తమ గ్రామాలకు, తమ వాడలకు, తమ ఇంటికి రావొద్దని ఈ సందర్భంగా పేర్కొంటున్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం సోమ్లనాయక్ తండావాసులు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డికే తామంతా ఓట్లు వేస్తామని తీర్మానించారు. ఈ మేరకు స్పీకర్‌ను కలిసి తీర్మాన ప్రతులను అందజేశారు. సీఎం కేసీఆర్, పోచారం శ్రీనివాసరెడ్డి వల్లే తమ తండా అభివృద్ధిపథంలో సాగుతున్నదని, వారికి ఓటు ద్వారా ధన్యవాదాలు తెలుపుకుంటామని ఈ సందర్భంగా తండావాసులు పేర్కొన్నారు. తమ గ్రామానికి ఇతర పార్టీల వారు ఎవరూ రావొద్దని స్పష్టం చేశారు. స్వరాష్ట్రంలోనే తండాలు గ్రామ పంచాయ తీలుగా మారాయని, మా తండాను మేమే పాలించుకుంటున్నామని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని మల్లూర్ గ్రామానికి చెందిన 130 మంది మత్స్యపారిశ్రామిక సంఘం సభ్యులు జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండేకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు నిజాంసాగర్ మండల పరిషత్ కార్యాలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుర్గారెడ్డికి తీర్మాన పత్రాన్ని అందజేశారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ఉంటామని దళిత మహిళలు ప్రకటించారు. కందుగుల అంబేద్కర్‌కాలనీలో మంగళవారం మహిళలు సమావేశమయ్యారు. కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని దళితబంధు ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్ రుణం తీర్చుకుంటామని తీర్మానం చేశారు.

YADAGIRIGUTTA TEMPLE DEVELOPMENT AUTHORITY
ప్రవేశ ప్రకటన
యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ వారు ఆలయ నిర్మాణము 3 సంవత్సరాల డిగ్రీ కోర్స్ B.A. Traditional Sculpture and Architecture (Temple Architecture) నడుపుచున్నారు. దీనిలో ప్రవేశానికి ఆసక్తి కల్గిన వారు 16-10-2023 4.30 PMలోపు దరఖాస్తులు చేసుకొనుటకు ఆహ్వానించడమైనది. ఇతర వివరముల కొరకు www.ytda.in నందు చూడగలరు. ఫోన్ నెంబర్: 040-23400616, 9705887664.
Sd/- Vice Chairman & Chief Executive Officer
DIPR RO.No. 7566-PP/CL/ADVT/1/2023-24, Dt: 03-10-2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర నీటి సరఫరా & మురుగునీటి పారుదల మండలి
చీఫ్ జనరల్ మేనేజర్ (Engg) కార్యాలయం, STP సర్కిల్-II, HMWS&SB, బైరతాబాద్, హైదరాబాద్-04, T.S.
Lr No:HMWSSB/CGM(E)/STP-Cir-II/2023-24/ తేదీ: 03.10.2023
ఇ-టెండరు ప్రకటన

ఇ-టెండరు నోటీసు నెం. మరియు తేదీ	పని పేరు	అంచనా కాంట్రాక్టు విలువ
EP No.03/CGM(E)/ STP Circle-II/MOM-STPs/ 5 Years/2023-24, Dated: 06.10.2023	HMWSSB అధికార పరిధిలో 5 సంవత్సరాల కాలవ్యవధి కొరకు HMWSSB అధికార పరిధిలో STPలు & వాటిని కలిపే I&Dల మ్యానింగ్, ఆపరేషన్ మరియు నిర్వహణ.	రూ.192.60 కోట్లు

(1) ఆన్‌లైన్‌లో టెండరు డాక్యుమెంట్లు లభించు తేదీ: 06-10-2023న సా॥ 05.00 గం. నుండి మరియు టెండర్ల స్వీకరణకు చివరి తేదీ: 20-10-2023న సా॥ 04.00 గం. వరకు. (2) సంబంధిత చీఫ్ జనరల్ మేనేజర్ (Engg) పేరు మరియు చిరునామా: చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), STP సర్కిల్-II, HMWSSB, బైరతాబాద్, హైదరాబాద్-04. (3) సమాచారాన్ని నిర్దిష్టముగా 'ZIP' ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయవల్సిందిగా కాంట్రాక్టర్లు/సంస్థలు కోరబడుతున్నారు. (4) తదుపరి వివరాలను http://www.eprocurement.gov.inలో చూడవచ్చును.
సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), STP సర్కిల్-II, HMWS&SB, బైరతాబాద్, హైదరాబాద్-04, T.S.

రేవంత్‌కు చుక్కెదురు

- ఓటుకు నోటు కేసుపై రెండు పిటిషన్లు డిస్మిస్
- హైకోర్టులోనే తేల్చుకోవాలని సూచించిన సుప్రీంకోర్టు
- ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిటిషన్‌పై డిసెంబర్ 4న విచారణ

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): ఓటుకు నోటు కేసులో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి దేశ అత్యున్నత న్యాయ స్థానంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శాసనమండలి ఎన్నికల్లో ఎమ్మెల్యేలను కొనుగోలుచేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన రేవంత్‌రెడ్డి చంచల్‌గూడ జైలుకు వెళ్లారు. బెయిల్‌పై బయటకు వచ్చిన అనంతరం దాఖలు చేస్తూ వచ్చిన కేసులు వీగిపోతూ ఉన్నాయి. తొలుత ట్రయల్ కోర్టు, ఆపై హైకోర్టు, ఇప్పుడు సుప్రీంకోర్టులో ఆయనకు చుక్కెదురైంది. రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన రెండు వ్యాజ్యాలను న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం మంగళవారం కొట్టివేసింది.

హైకోర్టులో తేల్చుకోండి

ఓటుకు నోటు కేసులోని ఐదుగురు సాక్షులను ఒకేసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేయాలని ఒక పిటిషన్, ఓటుకు కోట్ల రూపాయలు ఇచ్చారనే అభియోగాల కేసు ఏసీబీ పరిధిలోకి రాదని పేర్కొంటూ మరో పిటిషన్ దాఖలు చేయగా వాటిని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. సాక్షులను ఎలా విచారణ చేయాలో హైకోర్టు/సుప్రీంకోర్టులు నిర్ణయించలేవని తేల్చి చెప్పింది. ఈ వ్యవహారం తెలంగాణ హైకోర్టులో ఉన్నదని, అక్కడే తేల్చుకోవాలని స్పష్టం చేసింది. ఓటుకు నోటు కేసు విచారణ ఏసీబీ కోర్టు పరిధిలోకి రాదని పేర్కొంటూ దాఖలు చేసిన మరో పిటిషన్‌పై ఏవిధమైన వ్యాఖ్య చేయబోమని అంటూ.. దానిని డిస్మిస్ చేసింది. ఇదిలా ఉండగా, ఈ కేసు నుంచి తనను తప్పించాలని కోరుతూ శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్య దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను డిసెంబర్ 4కు వాయిదా వేసింది.

సీఎం కేసీఆర్‌తోనే గిరిజనుల అభివృద్ధి

- తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే
- కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు నమ్మిమోసపోవద్దు
- మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, సత్యవతి రాథోడ్
- తీజ్, సేవాలాల్ భవనాలకు ప్రొసీడింగ్ కాపీల అందజేత

బంజార మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, సత్యవతి

భీమ్‌గల్, అక్టోబర్ 3: ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యమైందని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో తీజ్, సేవాలాల్ భవనాలకు నిధులు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాపీలను గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి మంగళవారం ఆయన అందజేశారు. భీమ్‌గల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా మంత్రులు బంజారా మహిళలతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నదన్నారు. తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. సేవాలాల్, తీజ్ భవనాల నిర్మాణానికి రూ.2.50 కోట్ల ప్రొసీడింగ్‌లను అందజేస్తున్నట్టు తెలిపారు. సీఎం కేసీఆర్ సహకారంతో తీజ్ భవనాల నిర్మాణాల కోసం రాష్ట్రంలో మొదటగా బాల్కొండ నియోజకవర్గంలోనే నిధులు ఇస్తున్నట్టు తెలిపారు. గిరిజన లంబాడాల అభివృద్ధికి కృషి చేస్తున్న తనను ఆశీర్వదించాలని మంత్రి కోరారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాయ మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. సీఎం కేసీఆర్‌కు మంత్రి ప్రశాంత్‌రెడ్డి కుడి భుజం లాంటివారని మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. స్వయంగా ఇంజినీర్ అయిన మంత్రి వేముల రాష్ట్రంలోని అనేక చారిత్రాత్మక కట్టడాల్లో భాగస్వామ్యం కావడం చాలా గొప్ప విషయమని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ గిరిజన యూనివర్సిటీ ప్రకటన మోసపూరితమని ఆరోపించారు. గిరిజన యూనివర్సిటీకి 9 కోట్లు కాదు కదా.. రూ. 9 లక్షల కోట్లు ఇచ్చినా గిరిజన బిడ్డలు బీజేపీని నమ్మరని తేల్చి చెప్పారు. ఒక్క అవకాశం ఇవ్వాలంటూ రేవంత్‌రెడ్డి ఏ ముఖం పెట్టుకుని అడుగుతున్నాడని, 65 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ తెలంగాణకు ఏం చేసిందో చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.

TELANGANA STATE POWER GENERATION CORPORATION LIMITED
VIDYUT SOUDHA :: HYDERABAD – 500 082.
NOTIFICATION No.1/CGM(Adm)/2023, dt.04.10.2023
DIRECT RECRUITMENT FOR THE POST OF ASSISTANT ENGINEER
(Electrical, Mechanical, Electronics & Civil)
The TSGENCO invites applications through online mode (www.tsgenco.co.in) from eligible candidates for appointment to the post of Assistant Engineer (Electrical, Mechanical, Electronics & Civil).
NOTIFICATION No.2/CGM(Adm)/2023, dt.04.10.2023
DIRECT RECRUITMENT FOR THE POST OF CHEMIST
The TSGENCO also invites applications through online mode (www.tsgenco.co.in) from eligible candidates for appointment to the post of Chemist.
The detailed notifications with break-up of vacancies, Educational Qualifications, Scale of Pay, Age-limit, Community, Selection Criteria and other instructions along with syllabus for written examination can be viewed at TSGENCO website www.tsgenco.co.in from 05.10.2023.
Place: Hyderabad
Date: 04.10.2023
D. PRABHAKAR RAO
Chairman and Managing Director

'మహా'రైతుజోరు.. సామాజిక పోరు

- మహారాష్ట్రలో ద్విముఖ వ్యూహంతో కదులుతున్న బీఆర్ఎస్
- విద్యార్థులు, మహిళల ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమం
- పలు అంశాల పరిష్కారానికి 'మహా' సీఎంకు బీఆర్ఎస్ లేఖ

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' పేరుతో మహారాష్ట్రలో అడుగుపెట్టి సంచలనం రేపిన భారత రాష్ట్రసమితి (బీఆర్ఎస్) 'మహా'గడ్డపై ద్విముఖ వ్యూహంతో దూసుకుపోతున్నది. ఓవైపు తెలంగాణ మాడల్ కోసం రైతు ఉద్యమ జోరు, మరోవైపు సామాజిక అంశాలపై పోరు చేస్తూ అన్నివర్గాల ఆదరణ చూరగొంటున్నది. రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచటం వంటి డిమాండ్లపై బీఆర్ఎస్‌తో షేత్కరీ సంఘటన్ జతకలిసి మహారాష్ట్ర సర్కారును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మహారాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 25 లక్షల పదాధికారుల నియామకం చేసి, ఈ నెలాఖరు నాటికి మరో 5 లక్షలను జమచేసి మొత్తం 30 లక్షల పదాధికారుల లక్ష్యానికి చేరువలో ఉన్నది. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నియోజకవర్గ సమన్వయకర్త, సహాయ సమన్వయకర్తల నేతృత్వంలో గ్రామస్థాయి నుంచి తాలూకా, నియోజకవర్గ స్థాయిలో పార్టీ ప్రధాన కమిటీలు, వాటికి అనుబంధంగా ఉండే కిసాన్, యువ, విద్యార్థి, మహిళా, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, శ్రామిక సహా 9 కమిటీలను బీఆర్ఎస్ విజయవంతంగా పూర్తిచేసింది. నియోజకవర్గ సమన్వయకర్తల ఆధ్వర్యంలో 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' నినాదంతో తెలంగాణ మాడల్ గ్రామగ్రామాన విస్తృత ప్రచారం, అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని ఆరు ప్రాంతీయ కేంద్రాలు, వాటి పరిధిలోని జిల్లాల్లో నెలకొన్న వివిధ సామాజిక అంశాలపై బీఆర్ఎస్ రూపొందించిన ఉద్యమ కార్యాచరణ అమలు అక్కడి ప్రజల్లో విస్తృత చర్చకు దారితీస్తున్నది. గులాబీదళం సృష్టిస్తున్న ప్రకంపనలకు మహారాష్ట్ర రాజకీయ పార్టీలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. తమకు ఎదురేలేదని మహారాష్ట్రలో విర్రవీగిన ఎన్సీపీ, శివసేన, శివసేన 2 (ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని పార్టీ), కాంగ్రెస్, బీజేపీ సహా పలు పార్టీల నుంచి మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్తు చైర్మన్లు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు వందలాది మంది ప్రజాబలానికి, డిమాండ్‌కు అనుగుణంగా గులాబీ గూటికి చేరుతున్న విషయం తెలిసిందే.

ప్రజా ఆకాంక్షలతో మమేకం

మహారాష్ట్రలో రైతు డిమాండ్ల సాధనే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ ఇతర ప్రజా ఆకాంక్షలను అందిపుచ్చుకొని ముందుకు సాగుతున్నది. తాజాగా విద్యార్థులు, యువకులు, మహిళల ఆకాంక్షలకు అనుగుణంగా గులాబీ పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ ప్రజా ఉద్యమాలతో మమేకమవుతున్నది. మహార